క్లుప్తంగా

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి


వలిగొండలో మాట్లాడుతున్న క్రిస్టఫర్

వలిగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 25 పెన్షన్ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్‌గౌడ్, చాంద్ పాషా, సీలం స్వామి, గంధమల్ల మలమ్మ, బాలయ్య, నోముల శంకర్, గణేష్, శ్రీను, రమేష్, పుష్ప, లింగం పాల్గొన్నారు.

18నుంచి రాజకీయ శిక్షణ తరగతులు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అడ్డగూడూరు : దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగుతాయని ఆ సమితి జిల్లా నాయకుడు శాంతి కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని అబేడ్కర్ చౌరస్తాలో శిక్షణ తరగతుల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ప్రవీణ్, నరేష్, చరణ్, ధనుష్, సాయి పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం


ప్రశాంత్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): ఇటీవల గుండాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో కీలకంగా వ్యవహించి నిందితులను పట్టుకున్న ఘటనలో కీలకంగా వ్యహరించి ఉన్నతాధికారుల మన్ననలు పొందిన ఆత్మకూరు(ఎం) మండలం రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కంభంపాటి ప్రశాంత్‌ను గ్రామస్తులు ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా అతడిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రేగోటి పాండురంగం, కంభంపాటి సోమరామరాజు, వల్లందాసు మధు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తదితరులు

అడ్డగూడూరు: మండల పరిధిలోని బొట్టుగూడెం గ్రామానికి చెందిన జెక్కుల వసంతరావు, జాకటి పున్నయ్యలు ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, వెంపల సోమిరెడ్డి, వెంకన్న, బాబు పాల్గొన్నారు.

మోత్కూరులో...

మోత్కూరు : మోత్కూరులోని గాంధీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు కూరెళ్ల పరమేష్ మాతృమూర్తి పాపమ్మ ఇటీవల మృతిచెందారు. ఆదివారం జరిగిన దశ దిన కర్మ సందర్భంగా పాపమ్మ చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు కె.యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8.30 గంటల నుంచి 11.30 వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల, పాత బస్టాండ్ నుంచి న్యూవివేరా హోటల్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, శృతినగర్, సస్తాబజార్, ఠాగూర్ రోడ్, సంజీవనగర్, హన్మాన్‌వాడ, ఆర్‌బీనగర్‌లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పచ్చడి ‘మామిడి’కి భలే గిరాకీ

- వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న అమ్మకందారులు
- పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్న ప్రజలు
- ఒక్కో కాయ రూ.10నుంచి రూ.20కి విక్రయం


చౌటుప్పల్‌లో మామిడికాయలు కొనుగోలు చేస్తున్న మహిళ

చౌటుప్పల్ : ప్రస్తుతం పచ్చళ్ల సీజన్ కావడంతో ఆవకాయ (పచ్చడి మామిడికాయ)ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. చౌటుప్పల్‌లో ఆదివారం జరిగే వారాంతపు సంతలోనూ విక్రయాలు జోరుగానే సాగుతున్నాయి. ప్రస్తుతం ఇతర రోజుల్లోనూ వ్యాపారులు మామిడికాయలను అందుబాటులో ఉంచుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు పచ్చడి పెట్టుకునేందుకు నాణ్యమైన, రుచికరమైన మామిడికాయలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

వివిధ మండలాల నుంచి దిగుమతి

పచ్చడి మామిడి కాయలు చౌటుప్పల్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకువస్తున్నారు. చౌటుప్పల్ తోపాటుగా చిట్యాల, నల్లగొండ, మునుగోడు, రామన్నపేట, నార్కట్‌పల్లి మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి రైతులు, వ్యాపారులు ఇక్కడికి మామిడికాయలను తీసుకువచ్చి విక్రయిస్తారు. కొనుగోలుదారులు సైతం చౌటుప్పల్‌తో పాటు సమీప మండలాల నుంచి వస్తారు. సైజును బట్టి ఒక్కో కాయను 10నుంచి 20రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఒకప్పుడు మామిడికాయ పచ్చడి పెట్టుకునేందుకు స్థానికులే అధికంగా ఇష్టపడేవారు. కానీ ప్రస్తుతం స్థానికంగా నివాసం ఉండే వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు కూడా మొగ్గు చూపుతున్నారు. దాంతో పచ్చడి మామిడి కాయలకు డిమాండ్ బాగా పెరిగింది.

మామిడికాయ పచ్చడికి ప్రాధాన్యమిస్తాం



మామిడికాయ పచ్చడి అంటే మాకెంతో ఇష్టం. ప్రతిఏటా పచ్చడి పెట్టుకుంటాం. పచ్చడి కోసం తోటల వద్ద లేదంటే మార్కెట్‌లో కాయలు కొనుగోలు చేస్తుంటాము. పచ్చడి రుచిగా ఉండేందుకు అవసరమైన విధంగా మేలు రకమైన కాయలు ఎంపిక చేస్తాము. మేలైన కాయల ఎంపికతోనే పచ్చడి రుచితోపాటు చాలా రోజుల వరకు నిల్వ ఉంటుంది. అందుకే అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటాం.

– భీమిడి మోహన్‌రెడ్డి, హనుమాన్‌నగర్‌కాలనీ, చౌటుప్పల్

ముక్కలు కట్ చేసి..

మామిడి కాయలు తీసుకెళ్లి పచ్చడికి అనుగుణంగా ముక్కలు చేయాల్సి ఉంటుంది. అయితే అది అందరికీ కుదరదు. ముక్కలు ఇష్టానుసారంగా కట్ చేస్తే ముక్కలు చిత్తడిగా మారి పచ్చడి చెడిపోయే ప్రమాదం ఉంటుంది. మామిడి కాయలను ఎక్కడ కట్ చేయించాలో తెలియక పచ్చడి పెట్టనివారు కూడా చాలా మంది ఉన్నారు. అలాంటి వారి ఇబ్బందిని గమనించిన అమ్మకందారులు తమ వద్దనే ముక్కలు కట్ చేసి ఇస్తున్నారు. అందుకోసం కొంత మేరకు డబ్బులు తీసుకున్నారు.


పచ్చడి కోసం ముక్కలు కట్ చేస్తున్న అమ్మకందారులు

మూసీ బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టాలి


వలిగొండ: బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


పోచంపల్లి : ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

- భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : మూసీ నది బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రం సమీపంలోని మూసీనది బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడారు. భవిష్యత్తులో వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అమర్ న్యూరో సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతారెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, ఈఈ వెంకటేశ్వరరెడ్డి, ఏఈ రాజశేఖర్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

భూదాన్‌పోచంపల్లి : మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శివారెడ్డిగూడెంలో మహ్మద్ ఆరీఫ్, మహ్మద్ అఫ్రాస్, మహ్మద్ జావిద్ దాతలు అందించిన రూ.45లక్షల వ్యయంతో నిర్మించిన ‘మసీద్‌-ఏ-ఖాజాబేగం’ నూతన మసీద్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పాక మల్లేశ్‌యాదవ్, నాయకులు సామ మధుసూదన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, ఉపునూతల వెంకటేశ్, కాసుల అంజయ్య, బండారు ప్రకాశ్‌రెడ్డి, మహ్మద్ ఆరీఫుద్దీన్ పాల్గొన్నారు.

రుద్రవెల్లి వంతెనకు మరమ్మతులు చేపట్టాలి

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి మూసీ వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రుద్రవెల్లి సమీపంలో గల మూసీ వంతెనను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులు, పింగల్‌రెడ్డి, శ్యాంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత


మాట్లాడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రాజాపేట : ఆత్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి మఠం దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు తిగుళ్ల రామమూర్తి శర్మ, ఆలయ పూజారి చలివేదుల రామకృష్ణల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అంకతి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకిసేవ నిర్వహించారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివాజీ, యువకేసరి ఫ్రెండ్‌యూస్ సభ్యులతోపాటు, ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలోని మాసాయిపేట, పెద్దకందుకూరు, చిన్నకందుకూరు తదితర గ్రామాల్లో ఆదివారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ తరగతులు, ఆంగ్ల బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు.


యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మోడల్ టెస్టులతో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది


మోడల్ టెస్టు ప్రశ్నపత్రాలను ప్రదర్శిస్తున్న ఐలు జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులు

భువనగిరి క్రైం : మోడల్ టెస్టులతో విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్ గౌడ్ అన్నారు. ఆదివారం బార్ అసోసియేషన్ హాలులో జూనియర్ సివిల్ జడ్జి జేసీజే మోడల్ టెస్టును వారు ప్రారంభించి మాట్లాడారు. మోడల్ టెస్టు రాయడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఐలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఐలు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదూగ సోమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ఎండి.అమీర్, కిరణ్ కుమార్, ముద్దసాని చంద్రశేఖర్, సుమలత పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మిన్నంటిన సంబరాలు


ప్రధానిగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్క్రీన్ పై తిలకిస్తున్న బీజేపీ నాయకులు


చౌటుప్పల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి తిలకించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చందా మహేందర్‌గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ ధశరథ, రత్నపురం బలరాం, నాయకులు మహమూద్,నీలం రమేష్, జనగాం నర్సింహాచారి, రత్నపురం శ్రీశైలం,లక్ష్మణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కేంద్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటవ్వడం, నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంపట్ల బీజేపీ శ్రేణులు ఆదివారం పట్టణ కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. బ్యాండు మేళంతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో నాయకులు రమనగోని శంకర్, దూడల భిక్షంగౌడ్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

మోత్కూరు : బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూరులోని అంబేడ్కర్ చౌరస్తాతో పాటు మండలంలోని పాలడుగు గ్రామంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేషం, ముత్తినేని తిరుమలేష్, మామిడాల రాకేష్, మరాటి అంజయ్య, గూడె మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : పీఎంగా మోదీ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి మండల కేంద్రంలో నెమిల, రేణికుంట తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో


మోత్కూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

దాచపల్లి రాజు, కాయితి బాల్‌రెడ్డి, ఠాకూర్ వినోద్ సింగ్, గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, శ్రీను నాయక్, జెన్న సిద్దులు, సిద్దేశ్వర్, శేఖర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రధానిగా మూడోసారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చిక్క కృష్ణ, డబ్బీకార్ సాహేశ్, గుండ్ల రాజుయాదవ్, మేకల చొక్కారెడ్డి, ఏలే శ్రీనివాస్, తండ రమేశ్, గొలనుకొండ ప్రభాకర్ పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, పల్లపు దుర్గయ్య, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, తాటిపాముల శివక్రిష్ణ, వనం అంజయ్య, దావనూరి వెంకటేశం, కట్ట యాదయ్య, బండ మధుకర్‌రెడ్డి, కొమ్ము యాదయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఆదివారం రాత్రి బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కూరాకుల వెంకన్న, సోమిరెడ్డి నర్సిరెడ్డి, మేకల ఇమ్మానియల్ పాల్గొన్నారు

● రహదారులకు హరిత తోరణం




ఆత్మకూరు(ఎం) : కాల్వపల్లి-కొండాపురం రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు, కూరెల్ల-రహీంఖాన్‌పేట రోడ్డు మార్గంలో..

రజకులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి

బొమ్మలరామారం : రజకకులస్తులకు వ్యక్తి గత రుణాలు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని తూంకుంట గ్రామంలో ఆదివారం నిర్వహించిన మండల రజక వృత్తిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, భాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పావులు,భూములు,నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అర్బన్ కాలనీ


కాలనీలో డ్రైయినేజీని పరిశీలిస్తున్న జహంగీర్

భువనగిరిటౌన్ : ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ సందర్శించారు. కాలనీలో అనేక సమస్యలు తిష్టవేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆయన వెంట బట్టుపల్లి అనురాధ, మాయ కష్ణ, గడ్డం వెంకటేష్, బందెల ఎల్లయ్య, మాతయ్య పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ట్యాంక్‌బండ్‌పై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కట్ట మైసమ్మ తల్లి నూతన ఆలయాన్ని ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సిరెడ్డి, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయూత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కొయ్యడ నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 2001–02 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు విరాళాలు వేసుకొని జమ చేసిన రూ. 67వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు బాలరాజు, మదన్మోహన్, అక్బర్, సత్యనారాయణ, ప్రకాశ్, భాను, మహేశ్, ప్రవీణ్, పాండు, పెద్దల బాబు, బాలాజీ, వెంకటేశ్, సుధాకర్, రవి, శేఖర్, కుమార్, సాయికృష్ణ, చిల్వేరు బాలనర్సింహ, లింగస్వామి, గణేశ్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.


ఆర్థికసాయాన్ని అందజేస్తున్న స్నేహితులు

16,17న బొడ్రాయి వేడుకలు

మోటకొండూర్: మోటకొండూర్ మండల కేంద్రంలో ఈ నెల 16,17వ తేదీల్లో బొడ్రాయి వేడుకలు జరుపనున్నట్లు మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, గ్రామపెద్దలు తెలిపారు. ఆదివారం గ్రామ పురోహితులు రామడుగు మణికంఠ శర్మ పండుగ తేదీలను ఖరారు చేసి పండుగ పత్రికను వారికి అందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బుగ్గ శ్రీశైలం, సిరబోయిన మల్లేష్‌యాదవ్, బొలగాని సత్యనారాయణ, భాస్కరుణి రఘునాథరాజు, కాంబోజు నాగరాజు, బొట్ల మంగతి, జంగవెల్లి జహంగీర్, జివిలికపల్లి నర్సింహ తదితరులు ఉన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్లుగా మట్టగజపు గంగమ్మ, చింత సోమక్క, బండి యాదయ్య, గోరుపల్లి రఘుపతిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మోతె విజయ్‌రెడ్డి, డైరెక్టర్లు బండ నర్సిరెడ్డి, బండ వెంకట్‌రెడ్డి, మోతె రాధాకిషన్‌రెడ్డి, దొండ మల్లేష్, చల్లా రామయ్య పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

చౌటుప్పల్ : రామోజీ ఫిల్మ్‌సిటీ, ఈనాడు గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల పట్టణ కేంద్రంలోని పేపర్ బాయ్స్, రూట్ ఆపరేటర్లు ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ పత్రికల ఏజెంట్లు సందగళ్ల మల్లేష్‌గౌడ్, బీ.శ్రీను, టి.నర్సింహ్మా, శ్రీను, శ్రీకాంత్, సత్తయ్య,భషీర్, రాజు, సమత్, చోటు, రాజు, రాము, మధు, మల్లేశం పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పేపర్ బాయ్స్, రూట్ ఆపరేటర్లు

● పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమావేశంలో పాల్గొన్న గుండాల జెడ్పీహెచ్ఎస్ 2003-04 బ్యాచ్ విద్యార్థులు


మోటకొండూర్ : ముత్తిరెడ్డిగూడెంలోని మానస విద్యామందిర్ 2009-10 బ్యాచ్ విద్యార్థులు


సమావేశమైన రామన్నపేట ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ విద్యార్థులు


సమావేశమైన భువనగిరి మండలం రాయగిరి జెడ్పీ హైస్కూల్ 2002-03 బ్యాచ్ విద్యార్థులు


భువనగిరి మండలం బస్వాపురం జెడ్పీ హైస్కూల్ 1995-96 బ్యాచ్ విద్యార్థులు


చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామ జెడ్పీ హైస్కూల్ 1994-95 బ్యాచ్ విద్యార్థులు